


# నవభూమి వరంగల్

అనుబంధం

24 మార్చి ,2025 సోమవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


## అత్యంత పారదర్శకంగా

# సంక్షేమ పథకాల అమలు

- మాజీఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం
- పేద వర్గాల సంక్షేమానికి పెద్ద పీట
- దేవాదుల 3వ దశపై కనీస అవగాహన ఉందా?
- జఫర్గఢ్, స్టేషన్ ఘనపూర్లో కల్యాణ లక్ష్మి
- సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 23** తెలంగాణ రాష్ట్రంలోనీ పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ వారి అభ్యున్నతికి పాటుపడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కొనియాడారు.జఫర్గడ్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులపంపిణీ కార్యక్రమానికిఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈసందర్బంగా జఫర్గడ్ మండలానికి సంబందించిన 25మంది కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు 25లక్షల 02వేల 900రూపాయల విలువ గల చెక్కుల%శీ%దించారు,అలాగే 66మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 23లక్షల 01వేయి రూపాయల విలువగల చెక్కులను మొత్తం 91మంది లబ్ధిదారులకు 48లక్షల 03వేల900రూపాయల విలువగల చెక్కుల%శీ%దించారు. స్టేషన్ ఘనపూర్ మండలానికి సంబందించిన 17మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు 17లక్షల1వేయి 972రూపాయల విలువగల చెక్కులను అందజేశారు.అలాగే57మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 19లక్షల 08 వేయిల రూపాయల విలువగల చెక్కులను మొత్తం 74మంది లబ్ధిదారులకు 36లక్షల 09వేల 972 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ప్రజాక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆపన్న హస్తం అందిస్తుందని వెల్లడించారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేరుగా ఆర్థిక సహాయం చేరే విధంగా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ వాస్తవానికి దగ్గరగా ఉందని,3లక్షల 04వేల కోట్ల బడ్జెట్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన6గ్యారెంటీల అమలుకు 56వేల కోట్లను కేటాయించిందని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్లో సాగు నీటి రంగానికి పెద్ద పీట వేస్తూ 23 వేల కోట్ల నిధులు కటాయించిందని తెలిపారు. ఏడాది లోగ దేవాదుల పెండింగ్ పనులను పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి, ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. 3ఏళ్లలో లక్ష కోట్లు ఖర్చు చేసి కట్టిన కాళేశ్వరం కుంగిపోయి పనికిరాకుండా పోయిందని,.5వేల కోట్లతో పూర్తి అయ్యే దేవాదుల ప్రాజెక్టుకు కనీసం 500కోట్లు కూడా ఖర్చు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాదుల కాలువలు పూడికతో చెట్లు పెరిగి అద్వానస్థితిలో ఉన్నా పట్టించుకోని వారు ఇప్పుడు ఏమొహం పెట్టుకొని దేవాదుల వద్దకు వెళ్తున్నారని ప్రశ్నించారు?దేవాదుల3వదశపై ఏలాంటి అవగాహనతో మాట్లాడుతున్నారని, 3వ దశ టన్నెల్ పొడవు ఎంత? నీరు ఎక్కడికి వెళ్తుందో?తెలియని వారు దేవాదుల పంపు హౌస్ వద్దకు వెళ్లి ధర్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. గత 15ఏళ్ళు ఎమ్మెల్యేగా ఉండి ఏనాడూ కాలువల వెంట తిరగని వాడు, కాలువలలో తట్టేడు మట్టి తీయని వారు దేవాదుల కాలువల గురించి మాట్లాడటానికి కొంచమైనా సిగ్గు ఉండాలని ఆరోపించారు. ఎన్నేళ్లు గుర్తుకు రాని దేవాదుల పంపు హౌస్ గుర్తుకు వచ్చిందా? అనిప్రశ్నించారు?వరంగల్ వరప్రదాయిని దేవాదుల ప్రాజెక్టని,పెండింగ్ పనులను పూర్తి చేస్తే 6లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందని వెల్లడించారు. దేవాదులను పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రైతుల పంటలను కాపాడే ప్రయత్నం చేస్తున్నాననీ అన్నారు. ఏడాదిలోపు నియోజకవర్గంలోని ప్రతీఎకరానికి గోదావరిజలాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఎవరెన్ని విమర్శలు చేసిన పట్టించుకోనని కేవలం నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే ఏకైక ఎజెండా అని స్పష్టంచేశారు.ఈకార్యక్రమంలోఅధికారులు, మండల నాయకులు, లబ్ధిదారులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ముట్టడికి బయలుదేరి వెళ్లిన పాలకుర్తి

# యువజన కాంగ్రెస్ నాయకులు



**పాలకుర్తి నవభూమి మార్చి 23** ఉద్యోగాలు ఇవ్వండి యువకుల చేతులకు సంకెళ్లు కాదు అనే నినాదంతో జాతీయ యువజన కాంగ్రెస్ ఉదయ భాను చిబ్ పిలుపు మేరకు..పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సి రాజేందర్ రెడ్డి సూచన మేరకు.. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్ రెడ్డి పిలుపు మేరకు..ఈ నెల 25వ తేదీన జరగబోవు పార్లమెంట్ ముట్టడికి పాలకుర్తి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో.. డిల్లీకి బయలుదేరి వెళ్లిన పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు.ఈ సందర్భంగా ధరావత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో కేవలం దేవుళ్ళ పేరు చెప్పి కులాల మధ్య మతాల మధ్య గొడవలు పెట్టి గద్దెనెక్కిన బీజేపీ ప్రభుత్వం ఉద్యోగాలు అడిగితే విద్యార్థుల చేతులకు సంకెళ్లు వేసి లక్షలాది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని విమర్శించారు. ఈ కేంద్ర ప్రభుత్వ నియంత పాలనకు రాబోయే కాలంలో దేశ ప్రజలు కచ్చితంగా గుణపాఠం చెబుతారని అన్నారు. డిల్లీకి వెళుతున్న వారిలో పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్, జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బానోత్ అభిరామ్ ఉన్నారు.

# ప్రతి నీటి చుక్కను పొదుపుగా వాడుకోవాలి



## లొంక ఐలయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిర్రు సోమేశ్వర్



**పాలకుర్తి నవభూమి మార్చి 23** ఐలయ్య చిత్రపటానికి పూలు చల్లి నివాళు లర్పించిన కాంగ్రెస్ నాయకులు:జనగామ జిల్లా పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లొంక ఐలయ్య ఇటీవల మరణించగా,విషయం తెలుసుకుని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిర్రు సోమేశ్వర్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం మృతుని ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,9,500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బిర్రు సోమేశ్వర్ మాట్లాడుతూ..ఐలయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని,బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి సత్తిరెడ్డి, చిట్యాల ఐలమ్మ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోనే అశోక్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, యూత్ గ్రామ అధ్యక్షులు ముస్కురాము, ముస్కు బాబురావు, బిర్రు వెంకటేశ్వర్లు, తోడుసు అశోక్, అనుముల రమేష్, మహమ్మద్ చాంద్ బాషా, గోనె మల్లేష్, దామర సోమయ్య, అనుముల రాజు, పులి శ్యామ్, దామెర ప్రశాంత్, లొంక సురేష్, గాదరి కుమార్, తోడుసు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి చేయూత



**మంగపేట, మార్చి 23(నవభూమి):**మంగపేట మండలం కొత్త మల్లూరు గ్రామానికి చెందిన పుణ్యం గోవర్ధన్ అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి కుటుంబ పరిస్థితి గురించి ఆ గ్రామవాసి ములిగేల నరేష్ ద్వారా తెలుసుకున్న శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్టు చైర్మన్ ఏడు నూతుల ఈశ్వర్ చంద్ శర్మ , ట్రస్ట్ చైర్మన్ ఆదేశాల మేరకు ట్రస్ట్ మండల అధ్యక్షులు నూతుల కంటి ఈశ్వర్ చంద్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి సహాయంగా 50 కేజీల బియ్యం 5 కేజీల నూనె క్యాన్ అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ముఖ్య సలహాదారులు జై భీమ్ రామ్మోహన్, ట్రస్టు సభ్యులు నన్నే బోయిన సాంబయ్య, గ్రామస్తులు మునిగిల నరేష్, సాంబులు, శ్రీనివాస్, సరిత పాల్గొన్నారు,

## పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టుకున్న ఎస్సై లింగారెడ్డి

**పాలకుర్తి నవభూమి మార్చి 23** జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామం వడ్డెర కాలనీలో మానుపాటి ఆగయ్య ఇంటి ముందు మూడు ముక్కల పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను ఎస్సై లింగారెడ్డి ఆదివారం సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. బమ్మెర గ్రామానికి చెందిన ఓర్సు ప్రవీణ్, వరికుప్పల శ్రీకాంత్ ఓర్సు రాజు, ఓర్సు సాగర్ గుటుపర్తి ఐలయ్యలను పేకాట ఆడుతుండగా పట్టుకున్నారు. 3200, నాలుగు మొబైల్స్ ను పట్టుకోవడం జరిగింది. పేకాట ఆడుతున్న పై ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై లింగారెడ్డి. తెలిపారు. దాడుల్లో పోలీస్ సిబ్బంది రాజ్ కుమార్, రమేష్, సురేష్, మారయ్య, పాల్గొన్నారు.

## పాత కాంగ్రెస్ క్యాడర్‌ను

# పట్టించుకోని కడియం

- సింగపురం ఇందిరకు సముచిత స్థానం కల్పించాలి
- కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కొత్తపెల్లి బిక్షపతి



**స్టేషన్ ఘన్పూర్ నవభూమి, మార్చి 22 :** ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ లోకి వచ్చిన తర్వాత పాతకాంగ్రెస్ క్యాలెండర్ను పట్టించుకోవడంలేదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కొత్తపెల్లి బిక్షపతి, మాజీ ఎంపీటీసీ దయాకర్, ఎస్సీ సెల్ జిల్లానాయకులు చేపూరి రాజశేఖర్ లు అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఐ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన ఏడు మండలాల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో10 సంవత్సరాలు అధికారంలో లేనప్పటికీ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిరా నాయకత్వంలో ఎన్నో కష్టానష్టాలకు ఓర్చి బలోపేతానికై కృషి చేస్తూ, బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సైనికుల్లా పని చేశామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సింగపురం ఇందిరా కొద్ది తేడాతో ఓడిపోయి నప్పటికీ, ఇందిరా నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకోసం పని చేశామన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత కూతురు ఎంపీగా నిలబడితే అందరం కలిసి ఎంపీగా గెలిపించుకోవడం జరిగిందన్నారు. ఇంత కష్టపడ్డా మమ్మల్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు. కడియం శ్రీహరి వెంట కాంట్రాక్టర్ లు, భూ కబ్జా చేసిన వారు ఉంటే, సింగపురం ఇందిరా వెంట నిజమైన కాంగ్రెస్ నాయకు లు, కార్యకర్తలు ఉన్నారని అన్నారు పదవులు ,కాంట్రాక్టులు అడగడం లేదని కడియం శ్రీహరి తమనుగుర్తిస్తేచాలని అన్నారు. నియోజకవర్గంలో పదిమంది కూడా లేని కాంగ్రెస్ పార్టీని, వేల మందితో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి కాంగ్రెస్ పార్టీని బతికించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్ఘన్పూర్ ఇన్చార్జ్ సింగపురం ఇందిరకు అధిష్టానం సముచిత స్థానం కల్పించేలా కేబినెట్ హోదా పదవి ఇవ్వాలని కోరారు. లేనియెడల ఢిల్లీ వరకు వెళ్లైన అధిష్టానానికి విన్నవిం చుకుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దయాకర్, నాయకులు యాదవ రెడ్డి, కండ్ల కోలు బాలరాజు, చేపూరి రాజశేఖర్, రామచంద్రం, నారగోని పద్మ, జీడి కోర్నేల్, మంద ఆరోగ్యం,బత్తిని ఎల్ల గౌడ్, మునిగాల బిక్షపతి, 7 మండలాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నీటి చుక్కను పొదుపుగా వాడుకోవాలి

- బాలవికాస సంస్థ ప్రతినిధి ఎస్ విమల్

**స్టేషన్ ఘన్పూర్ నవభూమి, మార్చి 22 :** ప్రతి నీటి చుక్కను పొదుపుగా వాడుకొని, భావితరాల వారి కోసం నీటిని ఆదా చేయడమే వారికి మనమిచ్చే కానుక అని ఉన్నత పాఠశాల హెచ్ఎం టి శంకరయ్య చారి,బాలవికాస సంస్థ ప్రతినిధి ఎస్ విమల్ అన్నారు. చిల్పూర్ మండలంలోనిలింగంపల్లి గ్రామంలో గల ఉన్నతపాఠశాలలో శనివారం ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా సకల జీవరాసుల మనుగడలోనీటిప్రాముఖ్యతను మానవాళికి చాటి చెబుతూ, నీటి వన రుల సంరక్షణ బాధ్యత ప్రతిఒక్కరి బాధ్యతని తెలియ పరచుటకుబాలవికాసఆధ్వర్యంలో విద్యార్థి దశ నుండే పిల్లల్లో నీటి సంరక్షణ బాధ్యత పెంచుతూ నీటి వనరుల సక్రమ నిర్వహణలో విద్యార్థిని, విద్యార్థులను చైతన్య వంతం చేయడానికి వాక్ ఫర్ వాటర్కార్యక్రమాన్నినిర్వహించారు. ఈసందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, వర్షంనీరు భూమిలోకి ఇంకెలా చేసుకొని భూగర్భ జలాలు పెంచి జల సంరక్షణకై ముందుకు సాగాలని అన్నారు. బాల వికాస సంస్థ ప్రతి నిధి ఎస్ విమల్ మాట్లాడుతూ బాలవికాస సంస్థ గత 30 సంవత్సరాలు గా అనేక నీటి వనరుల సంరక్షణ కార్యక్రమాలు చేపడుతూ, నీటి సంరక్షణే ధ్యేయంగా ర్యాలీలు, మానవ హారాలు, అవగాహన సదస్సులు నిర్వ హించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం లోని 14 జిల్లాలోని 40 పాఠశాలల్లో ఇలాంటి కార్యక్ర మాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.




నీటి దినో త్సవానికి ఇతివృత్తంగా హిమానదాల పరిరక్షణ, నీటి ప్రాముఖ్యతపై విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్స్, పెన్నులు,పెన్సిల్లు,పరీక్ష సామాగ్రిలను అంద జేశారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి చుక్క లింగయ్య, మాజీ సర్పంచ్ ఏ రవీందర్, మాజీ ఉప సర్పంచ్ కె రాజన్న, అమ్మఆదర్శ కమిటీ చైర్మన్ కే రాధిక ,బాల వికాస చైర్మన్ మాటూరు శ్రీనివాస్,ఉపాధ్య క్షుడు జి కొమురయ్య, సభ్యులు కండ్లకోలు బాలరాజు, జీ సమ్మయ్య, కే మంజుల, సెంటర్ ఆపరేటర్ కే నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మాయన్మార్‌లో ఉన్న బాధితులను వెంటనే స్వగృహాలకు తీసుకరావాలి

- బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్

**మహాముత్తారం మార్చి23 నవభూమి:** మహాముత్తారం మండలం నిమ్మగూడెం,దొబ్బలపాడు గ్రామాలకు చెందిన ఇద్దరు యువకులు గత కొద్ది నెలల క్రితం ఉపాధి కోసం మాయన్మార్ కి వెళ్లి చిక్కుకున్నారు. వారి కోసం కరీంనగర్ లో కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ ని బాధిత కుటుంబ సభ్యులతో కలిసి అక్కడ ఉన్న యువకులను వెంటనే మన దేశానికి తీసుకొని రావాలని బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్ విన్నపించారు. ఆ యువకుల పూర్తి వివరాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారిని తీసుకొని వచ్చే బాధ్యత నాదే అని కేంద్ర మంత్రి బండి సంజయ్ హామీ ఇచ్చారన్నారు. వీరితో బాధిత కుటుంబ సభ్యులు మరియు ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బిజెపి కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.



# వరంగల్ ఆర్జెడి కార్యాలయం ముందు 24న జరిగే ధర్నాను జయప్రదం చేయాలి

## టిటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లె విజేందర్‌రెడ్డి



**మహాముత్తారం మార్చి23 నవభూమి:** మహాముత్తారం మండలంలో గత కొద్ది సంవత్సరాల క్రితం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి ప్రస్తుతం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న మీస రాజమల్లయ్య డూప్లికేట్ మెమోల కుంభకోణం, అవినీతి అక్రమాలు, ఉపాధ్యాయులపై వేధింపులకు పాల్పడ్డ ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలని తెలంగాణ టీచర్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లె విజేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మీస రాజ మల్లయ్య జడ్పిహెచ్ఎస్ కాటారంలో పనిచేసిన కాలంలో ఎస్ఎస్సి డూప్లికేట్ మెమోల కుంభకోణం, అడ్మిషన్ రిజిస్టర్ చించి వేయడం, ఇతర రిజిస్టర్లు మాయం చేయడం, అలాగే జడ్పిహెచ్ఎస్ మహాముత్తారం పాఠశాలలో అతను పని చేసిన సమయంలో మహిళ ఉపాధ్యాయులను వేధించడం లాంటి సంఘటనలు అన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి తేదీ:జనవరి 24 -2025 రోజున విచారణలో నిరూపితమయ్యాయని ఆయన తెలియజేశారు. మీస రాజ మల్లయ్య పై చర్యలు తీసుకోవాలని సంబంధించిన అట్టి నివేదికను ఆర్జెడి వరంగల్ అధికారికి పంపి నెలరోజులకు పైగా అవుతుందని ఇంకా అతన్ని సస్పెండ్ చేయకపోవడంపై ఆర్జెడి వైఖరికి నిరసనగా వరంగల్ ఆర్జెడి కార్యాలయం ముందు మార్చి 24న ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లె విజేందర్‌రెడ్డి అన్నారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని జిల్లాలోని ఉపాధ్యాయులు, విద్యావేత్తలు అందరూ కలిసి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# అగ్ని ప్రమాద బాధితురాలికి చేయూత

## మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో బాధితురాలికి నిత్యావసర సరుకుల పంపిణీ

**కాటారం,మార్చి 23 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ లోని దేవరాంపల్లి గ్రామ నేతకాని వాడ కు చెందిన జిముడ దుర్గమ్మ ఇల్లు ఆదివారం రోజు తెల్లవారి జామున ప్రమాదవశత్తు అగ్నికి గురి కాగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వారి వ్యక్తిగత సహాయకులు ప్రవీణ్ సంఘటనా స్థలానికి చేరుకుని సందర్శించి వారికి ముడి సరకులు అందజేసి ఆర్థిక సాయం చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్,మండల రెవెన్యూ అధికారి,ట్రాన్స్కో, ఫైర్, అధికారులతో మాట్లాడటం జరిగింది.వారితో పాటు ఐయిలినేని నవీన్ రావ్,ఓన్న వంశవర్ధన్ రావు,గంధం బాలరాజు గంధం భీమయ్య,నూకల సారయ్య,పాగే సురేష్,పాగే సమ్మయ్య,కుమ్మరి నగేష్,జాడి రామయ్య లు సందర్శించి బాధితురాలికి ధైర్యం చెప్పారు.



# ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగాలి

- రైతులు ఏదశలోనూ ఇబ్బందులు పడకూడదనీ ట్రాకింగ్ సిస్టం ఉండాలి
- జిల్లా కలెక్టర్, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 22** రబీసీజన్ 2024. 25కి సంబందించి ధాన్యం కొనుగోలుపై శనివారం కలెక్టరెట్లోని కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖలకు చెందిన అధికారులతో,అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) రోహిత్ సింగ్తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రబీ 2024.25 సంవత్సరంకి సంబందించి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.రైతులు ఎక్కడ కూడా ఏదశలోనూ ఇబ్బందులు తలెత్తకుండా నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్లాలని అన్నారు.గతంలో ఎలాంటి ఇబ్బందులు రాలేదని.ఈసారి కూడా అలాగే సాఫీగా ధాన్యంకొనుగోలు జరగాలన్నారు జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను రైతులకు అందు బాటులో ఉంచేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.మొత్తం 3,75,453 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా వేయగా, అందులో 2,35,954 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు ఇందులో 62013 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం, దొడ్డు రకం 1,73,941 మెట్రిక్ టన్నులు సేకరించాలని అంచనా వేశామన్నారు దీనిని దృష్టిలో పెట్టుకుని ఈసారి జిల్లాలో 300 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, వీటిలో సన్న ధాన్యం సేకరణ కోసం 119 కేంద్రాలు, దొడ్డు ధాన్యం సేకరణకు 181 కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ వివరించారు. సహకార సంఘాల ఆధ్వర్యంలో 134కేంద్రాలు, ఐకెపి 164, డీసీఎంఎస్ ద్వారా2,మొత్తం 300కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చి, ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర పొందేలా క్షేత్ర స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యంఏ' గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ. 2320, సాధారణ రకానికి రూ. 2300 ధర చెల్లించడం జరుగుతుందన్నారు. మద్దతు ధరతో పాటు సన్నాలకు క్వింటాకు రూ.500 బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు.ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ రైతులకు అవసరమైన అన్నిమౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పంట విక్రయ విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు.ధాన్యం కేంద్రాలకు వచ్చినప్పటి నుండి కొనుగోలు ప్రక్రియ అయిపోయి మిల్లులకి పోయేంత వరకు ప్రతి కొనుగోలు నిర్వాహకులు ట్రాకింగ్ సిస్టం ను మెయింటైన్ చేయాలన్నారు సన్నరకం, దొడ్డురకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఒకే దగ్గర కాకుండా కాస్త దూరం లో పెట్టుకొని ధాన్యం కలవకుండా చూడాలన్నారు వేసవి తీవ్రత దృష్ట్యా కేంద్రాల వద్ద తగిన నీడ, నీటి వసతి కల్పించాలన్నారు.సరిపడా సంఖ్యలో తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.రైతులకు నష్టం వాటిల్లకుండా తూకం, తరుగు వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని, ధాన్యం సేకరణ ముగిసేంత వరకు పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయి మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు.రైతుల నుండి ధాన్యం సేకరించిన వెంటనే టాబ్ ఎంట్రీలు జరపాలని, తద్వారా వారికి త్వరితగతిన చెల్లింపులు జరిగేందుకు ఆస్కారం ఉంటుందన్నారు.సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు.ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా క్షేత్ర స్థాయిలో రైతులను చైతన్యపరచాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతుల నుండి ఏచిన్న ఫిర్యాదు సైతం రాకుండా చూసుకోవాలని, ధాన్యం సేకరణలో క్షేత్రస్థాయి అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ముఖ్యంగా ధాన్యం రవాణాకు సరిపడా సంఖ్యలో వాహనాలను సమకూర్చుకోవాలని, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటవెంట జరిగేలా అవసరమైన సంఖ్యలోహమాలీలు ఏర్పాటు చేసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు తగిన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు.అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందు బాటులో ఉంచాలని, బాగా ఆరబెట్టిన, శుభ్రపర్చిన ధాన్యం మిల్లులకు పంపాలని అన్నారు.నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను అన్నికేంద్రాలకు సమకూరుస్తా%శీ% అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంటదవెంట రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని, ఏచిన్న ఇబ్బందికి సైతం తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వ హించాలని, క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. కాగా, రైతులు దళారులకు ధాన్యం కట్టబెట్టి మోసపోకుండా, ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సిఎమ్ఆర్ గురించి కలెక్టర్ మాట్లాడుతూ,ఖరీఫ్ 2024.25కి సంబందించి ప్రభుత్వంకి అప్పగించాలిసిన బియ్యన్ని త్వరగా ఇవ్వాలని మిల్లర్లకు సూచించారు.ఈసమావేశం లో ఆర్డీఓ గోపిరామ్, డి ఆర్డీ ఓ వసంత, డి ఎమ.సివిల్ సప్లై హాతీరామ్,వ్యవసాయశాఖ అధికారి రామారావు నాయక్, కో ఆపరేటివ్ అధికారి రాజేందర్రెడ్డి,మార్కెటింగ్ అధికారి నరేందర్ జిల్లాలోని రైస్ మిల్లర్లు, డి.పి.ఎమ్, రవాణా శాఖ అధికారి,మార్కుఫెడ్ డిఎం, ఏఈఓ, గన్ని గోదాం ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీసోమేశ్వర ఆలయానికి వెండి గంగాళం, అష్టలక్ష్మి చెంబు సమర్పించిన భక్తుడు

- సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు

**పాలకుర్తి నవభూమి మార్చి 23** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి వెండి గంగాళం, అష్టలక్ష్మి చెంబును భక్తుడు సమర్పించినట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు తెలిపారు.స్వామివారి పూజా కార్యక్రమాల్లో అభిషేకం నిర్వహించడానికి హనుమకొండ కు చెందిన, భక్తుడు నాంపల్లి మదనాచారి, లత, కుటుంబ సభ్యులు ప్రణీత్, నిహారిక, ప్రభాత్, రుషిత దంపతులు రూ. 4,22,704 విలువైన 2 కేజీల 981 గ్రాముల మిశ్రమ వెండి తో తయారు చేసిన వెండి గంగాళం, అష్టలక్ష్మి వెండి చెంబును ఆలయానికి అందజేసినట్లు ఈవో తెలిపారు.



# భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు, యువకులు పనిచేయాలి:టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్



**మహబూబాబాద్ టౌన్, మార్చి 23, నవభూమి:** దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన యోధులు, లక్ష్యం కోసం చిన్న వయసులోనే చిరునవ్వుతో ఉరికొయ్యను ముద్దాడిన విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 94వ వర్ధంతిని టిపిటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ థియేటర్ సెంటర్‌లో గల భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ మాట్లాడుతూ, భగత్ సింగ్ చిన్నతనం నుండి దేశభక్తిని పెంపొందించుకొని భారతదేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన యోధుడని, స్వాతంత్ర పోరాటంలో ఎంతో మంది యువతకు స్ఫూర్తిగా నిలిచారని, మరణాన్ని కూడా లెక్కచేయకుండా భారతదేశాన్ని బ్రిటిష్ బానిస సంకెళ్ల నుండి విముక్తి చేయడానికి పోరాడిన విప్లవకారుడని పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో నేటి విద్యార్థులు, యువకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ పూర్వ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, జిల్లా కార్యదర్శులు రాచకొండ ఉపేందర్, సంగ శ్రీనివాస్, వివిధ మండలాల బాధ్యులు వై. యాకయ్య, సరెడ్డి రామలింగారెడ్డి, సజ్జనము విద్యాసాగర్, ఏ. బాబురావు, గుండ్ల విజయకుమార్, తీగల రమేష్, కే. వెంకటేశ్వర్లు, కదిరి ప్రభాకర్, దైద వెంకన్న, విజయరాజ్, కోడెం శ్రీనివాస్, బి. జబ్బర్ లాల్, తల్లాడ శ్రీనివాస్, గోనె కార్తిక్, రఫీక్, మల్లికార్జున్, ఏ. సురేష్, చిందం శ్రీనివాస్, బి. ప్రకాష్, బి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# దేవరాంపల్లిలో అగ్ని ప్రమాదం దగ్ధమైన ఇల్లు

### సుమారుగా రూ.10 లక్షల ఆస్తి నష్టం

### ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి

**కాటారం,మార్చి 23 నవభూమి ప్రతినిధి:** షార్ట్ సర్క్యూట్ తో పెంకు టిళ్లు అగ్ని ప్రమాదానికి గురై బుగ్గి పాలైన సంఘటన కాటారం మండలంలోని దేవరాంపల్లి గ్రామంలో ఆదివారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. గ్రామస్తులు, బాధితురాలు జిముడ దుర్గమ్మ పూర్తి వివరాల ప్రకారం దుర్గమ్మ గ్రామంలో తెలిసిన వారి ఇంట్లో నిద్రపోతున్న క్రమంలో ఆదివారం తెల్లవారు జామున 2.30 గంటలకు ఇంట్లో నుంచి భారీగా పొగ,మంటలు గమనించిన గ్రామస్తులు కేకలు వేస్తూ ఇంటి యజమాని దుర్గమ్మను సమాచారం ఇచ్చారు. మంటలు ఆర్పడానికి మంథని అగ్ని మాపక అధికారులకు సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపు జరగాల్సిన నష్టం జరిగింది. అప్పటికే ఇల్లు మొత్తం కాలీ పోయి బూడిదయింది. ఈ అగ్ని ప్రమాదంలో 1.50 లక్షల నగదు, రెండు తులాల బంగారం,20 తులాల వెండి,రెండు క్వింటాళ్ల బియ్యం,నిత్యావసర సరుకులు,వస్తువులు బుగ్గి పాలైనట్లుగా బాధితురాలు కన్నీరుమున్నీరై%శీ%ది. రూ.10 లక్షల నష్టం జరిగి కట్టుబట్టలతో రోడ్డున పడ్డానని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధితురాలు తోపాటు గ్రామస్తులు కోరుతున్నారు.





### ఉపాధ్యాయులకు సర్వీస్ ప్రొటెక్షన్

# తక్షణమే కల్పించాలి

**మంగపేట, మార్చి 23(నవభూమి):** ఉమ్మడి జిల్లా లో ఉన్న మ్యూచువల్ పరస్పర బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకి తక్షణమే సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని మ్యూచువల్ జిల్లా అధ్యక్షుడు గడ్డంశ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యూచువల్ ట్రాన్స్ఫర్ ప్రక్రియ 317 జీవో వల్ల ఏర్పడి న సమస్య తీవ్రతను తగ్గించడానికి ఏర్పడిన ప్రక్రియలో ఒక భాగం. జిల్లా అలోకేషన్ ప్రక్రియకు ముందు ప్రతి వ్యక్తి ఆప్షన్స్ ఇవ్వడం జరిగింది. ఇక్కడ జరిగిన పొరపాటేమంటే వారి పుట్టి, పెరిగిన, చదివిన, ప్రాంతాన్ని పక్కనపెట్టి కొద్దిమంది నాయకుల ఒత్తిడి మేరకు సీనియారిటీ ప్రాతిపదికన అలోకేషన్స్ చేయడం వల్ల దాదాపు 70% మంది వారిస్థానికతను కోల్పోయారు. తదుపరిఎవరైతేవారిస్థానికతను కోల్పోయారో వారి నుండి వినతులు తీసుకున్నారు కానీ వాటిని పరిష్కరించకుండానే అప్పుడున్న పాతప్రభుత్వానికి మద్దతుగాకొద్దిమంది సంఘాల ఒత్తిడి మేరకు 21 జీవోను తీసుకు రావడం జరిగింది. కానీ 21 జీవో కొత్త జిల్లాల ఏర్పాటు ప్రక్రియ పూర్తిగా అయిన తర్వాత మాత్రమే 21 జీవో ఇవ్వాల్సి ఉండేది అప్పటికి 60 రోజుల గ్రేస్ పీరియడ్ మిగిలి ఉన్నది. అభ్యంతరాల పరిష్కారం కొరకు. అప్పుడు ఏ ఒక్కరు కూడా మ్యూచువల్ ట్రాన్స్ఫర్ కి ఒప్పుకోలేదు. ఆ కొద్ది రోజులకే 402 జీవోను తీసుకురావడం జరిగింది. అప్పుడుచాలామంది మ్యూచువల్ (పరస్పర) బదిలీకి అప్లైచేసుకున్నారు. ఆ తర్వాత చివరి క్రమంలో అండర్ టేకింగ్ అనే ఒక అర్థం పర్థం లేని టెక్నికల్ అంశాన్ని, ఉద్యోగులని ఇబ్బంది పెట్టే అంశాన్ని,ఉద్యోగులను ఒప్పించి ఇరికించే అంశం ముందు పెట్టడం జరిగింది. ఇది ఇచ్చే క్రమంలో కోర్టు తుది తీర్పుకు లోబడి ఉంటామని మ్యూచువల్ కోరుకునే అభ్యర్థులు తెలుపడం జరిగింది. ముమ్మాటికి ఈ ప్రక్రియ అభ్యర్థుల అలోకేషన్స్ లో భాగంగానే ఈ ట్రాన్స్ఫర్ జరిగాయి .పిఓ- 2018 యాక్ట్ పేరా 4.2 ప్రకారమే జరిగింది. ఈ ప్రక్రియ పూర్తిగా గ్రేస్ పీరియడ్ 60 రోజులలోపే జరిగింది. 21 జీవో గాని, 402 జీవో గాని మ్యూచువల్ ట్రాన్స్ఫర్ అప్లై ప్రక్రియ కానీ, 60 రోజుల లోపే జరిగింది. కొత్త జిల్లాల ఏర్పాటు ప్రక్రియ పూర్తిస్థాయిలో అప్పటివరకు పూర్తి కాలేదు. ఫైనాలిటీ కాలేదు. కానీ కొద్దిమంది ఉపాధ్యాయులు కోర్టుకు వెళ్లడం మూలంగా అప్పుడున్న ప్రభుత్వం గట్టిగా తమ వాదనలు వినిపించకపోవడం మూలంగా 42 జీవో సస్పెండ్ చేయడం జరిగింది . దానివల్ల 21 జీవో ముందుకు వచ్చింది. తద్వారా మ్యూచువల్ తీసుకున్న అభ్యర్థులు అగమ్య గోచరంగా తయారయ్యారు ఇట్టి విషయాన్ని అప్పటి పాత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా తాత్సరం చేశారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత నైనా 317 బాధితులకు గాని, మ్యూచువల్ తీసుకున్న అభ్యర్థులకు గాని న్యాయం చేస్తారని ఎంతో ఆశపడ్డాం కానీ మా సమస్యకు పరిష్కారం చూపకుండా మ్యూచువల్ కోరుకున్న అభ్యర్థులకు తరపున అనుకూలంగా ఎలాంటి కౌంటర్ కోర్టులో దాఖలు చేయలేదు తద్వారా ఇప్పటికీ మా కేసు వాయిదాల మీద వాయిదాలు పడుతూ ఉన్నది. ఇది అక్షరాల ప్రభుత్వమే చేసిన ప్రక్రియ కాబట్టి ప్రభుత్వమే కలగజేసుకొని మాకు అనుకూలంగా తీర్పు వచ్చే విధంగా కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. కావున ప్రస్తుత కొత్త ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడుస్తున్నప్పటికీ పై విషయాన్ని పూర్తిగా పరిశీలింప చేసి ఉమ్మడి జిల్లాలో వెళ్లిన ఉద్యోగులందరికీ సర్వీస్ ప్రొటక్షన్ కల్పించాలని వారు కోరారు జిల్లా కార్యవర్గ సభ్యులు జన్ను అనిల్, కొమరం నాగభూషణం, కుమార్, మాచర్ల బిక్షపతి, అంబేద్కర్, రాజశేఖర్, లక్ష్మణ్, శనిగరపు రాజబాబు, మల్లం నరేష్,పటాన్ ఆస్మా బేగం కందుల నాగరాజు, జమీల్, తదితరులు పాల్గొన్నారు.



ఎంటిఎఫ్ ములుగుజిల్లా అధ్యక్షుడుగడ్డంశ్రీనివాస్

# ముదిరాజులను బీసీ (డీ)నీ బీసీ(ఏ)లోకి మార్చాలి

- తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలి
- ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య ముదిరాజ్

**స్టేషన్ ఘన్పూర్ నవభూమి మార్చి 23** అభయహస్తంలో పేర్కొన్న జీవో నెంబర్ 15ను 19 ఫిబ్రవరి 2029 ప్రకారం ముదిరాజులను బిసి(డి)నీ బీసీ(ఏ) లోకి మార్చడం జరగాలని సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రాష్ట్ర బీసీ కమిషన్ పరిష్కరించ డానికి ఆదేశాలు జారీ చేసి%శీ%ది. పైహామీని అమలు చేయడానికి ప్రభుత్వం సహక రించాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య ముదిరాజ్ కోరారు. ముదిరాజుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య మాట్లాడుతూ, తెలంగాణలో అత్యంత ప్రాచీన%శీ% నుంచి అధిక జనాభా గల కులమైన ముదిరాజులు సమాజంలో అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నామన్నారు. ప్రభుత్వం చేసిన సమగ్ర కులగనలలో ముదిరాజులే ఎక్కువగా ఉన్నారని తేలడం జరిగిందన్నారు. అలాంటి ముదిరాజులు సమాజంలోని సామాజిక, ఆర్థిక,రాజకీయ, రంగాలలో ఇంత తక్కువ స్థాయిలో ప్రాతినిధ్యం ఉన్న విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నామన్నారు. 2023 లో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం ముదిరాజుల సమస్యలను పరిష్కరించాలన్నారు . ముదిరాజుల అభివృద్ధి కోసం ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఏర్పాటు చేస్తూ ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలి పారు ఈ సొసైటీ కి సంవత్సరానికి 1000 కోట్ల నిధులు ప్రభుత్వం కేటాయించాలని విజ్ఞప్తిచేశారు. మత్స్యకారు ల హక్కులకు సంబంధించి మత్స్యకార సామాజిక వర్గాల మధ్య పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్క రించేందుకు తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డు ఏర్పా టు చేయాలని, మత్స్య సంపద అభివృద్ధి అమలుకై 1000 కోట్ల నిధులు మంజూరు చేసి 75 శాతం సబ్సిడీ తో సంక్షేమ పథకాలు చేపట్టాలని కోరారు. తెలంగాణ మత్స్యఅభివృద్ధకోసం తెలంగాణమత్స్య కోఆపరేటివ్ ఫెడరేషన్ కు వెంటనే ఎన్నికలు జరిపి చైర్మన్, పాలక మండలి నియమించాలని కోరారు. మత్స్య పారిశ్రామి క సహకార సంఘాల ఎన్నికల కమిటీలు సంపూర్ణంగా పూర్తి చేయాలని, హైదరాబాద్ కోక పేటలో చేపట్టిన నిర్మాణానికి ప్రభుత్వం తరపున నిధులు మంజూరు చేయించాలని, ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం 100% మత్స్యకారులకు చేరే విధంగా పంపిణీ చేపట్టా లని, దానికి సమానమైన నగదును సొసైటీలకు అంద జేయాలని రాజకీయరంగంలో ముదిరాజు ప్రాతినిధ్యం పెంచడానికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని, తెలం గాణ శాసనమండలిలో మూడు స్థానాలు, రాజ్యసభ లో ఒక స్థానం, 10% కార్పోరేషన్లలో ముదిరాజులను చైర్మన్లుగా నియమించాలని కోరారు. పైసమస్యలన్నీ ప్రభుత్వ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ చీఫ్ ప్రమోటర్ నీల రాజు, జిల్లా కార్యదర్శి కట్ల సదానందం, స్టేషన్ ఘన్పూర్ మత్స్య సొసైటీ చైర్మన్ నీల సోమన్న,మండల గౌరవఅధ్యక్షుడు ముదిరాజ్ మహాసభ నాయకులు గొడుగు శ్రీనివాస్, లింగన బోయిన శ్రీనివాస్,పెసరు సారయ్య, నారబోయిన గోపాల్, నీల రాజు, నీల పర్శరాములు, నీల సాంబ రాజు, పొన్నం నాగరాజు, రఘు, రాజు, పాల్గొన్నారు.



